క్లుప్తంగా

వన మహోత్సవ ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శేషాద్రి

గంభీరావుపేట: ముస్తాబాద్ మండలం చిప్పలపల్లిలో నిర్వహించే వనమహోత్సవ ఏర్పాట్లను మంగళవారం డీఆర్‌డీవో శేషాద్రి పరిశీలించారు. జిల్లాలో ముఖ్యంగా గౌడ సంఘం భూములలో ఈత మొక్కలు నాటుటకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎక్సైజ్ అధికారులతో సమన్వయంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు.
వీర్నపల్లి: మండల కేంద్రంతోపాటు బాబాయ్ చెరువు తండా నర్సరీ, ప్లాంటేషన్ ప్రదేశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి మంగళవారం పరిశీలించారు. వన మ హోత్సవంలో భాగంగా ప్రతీ గ్రామంలో ఉపాధి కూలీలతో గుంతలు తీయించాలని, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పెద్ద ఎత్తున మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి వాజిద్, ఉపాధి ఏపీవో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు



నోటీస్ అందజేస్తున్న అధికారులు

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలను జిల్లా ఇన్‌చార్జి డీఈవో వినోద్ కుమార్, వేములవాడ మండల విద్యాధికారి బన్నాజీలు మంగళవారం తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాలలను కొనసాగిస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలోని ఐదు ప్రైవేట్ పాఠశాలలకు అధికారులు నోటీసులు అందజేసినట్లు తెలిపారు.ఇప్పటికే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నామని సదరు ప్రైవేట్ పాఠశాల యజమానులు అధికారులకు తెలిపారు. అయితే రెండ్రోజుల్లో దరఖాస్తు చేసుకున్న వివరాలతో పాటు పాఠశాలకు కావాల్సిన అనుమతుల పత్రాలను అందించాలని నోటీసు ద్వారా తెలిపినట్లు మండల విద్యాధికారి బన్నాజీ పేర్కొన్నారు.

18న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సభ

సిరిసిల్ల: పట్టణంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 18న పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు 'సెస్' ఇన్‌చార్జి మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం (సీజీఆర్ఎఫ్) నిజామాబాద్ చైర్‌పర్సన్ ఇ.నారాయణ అధ్యక్షతన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో ఎదుర్కొంటున్న సమస్యలను వినియోగదారులు వేదికలో వివరించాలని కోరారు.

పట్టాభిషేకం



బోయినపల్లి: వరదవెల్లిలో 70 రోజులుగా రామాయణ ప్రవచనాలు జరుగుతున్నాయి. చివరి రోజు మంగళవారం శ్రీరామ పాదుక పట్టాభిషేక మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఊరేగింపుగా హనుమాన్ ఆలయానికి చేరుకొని ఆలయ ఆవరణలో పట్టాభిషేక క్రతువు నిర్వహించారు. గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ

వేములవాడరూరల్: వేములవాడ డివిజన్ వ్యవసాయశాఖ అధికారిగా తోట శ్రీనివాస్‌రావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన రామారావు జిల్లా అగ్రికల్చర్ కార్యాలయనికి బదిలీపై వెళ్లగా అక్కడ పనిచేసిన శ్రీనివాసరావు వేములవాడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏడీఏను కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, సంఘం డైరెక్టర్లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. బదిలీపై వెళ్లిన రామారావును సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏపీసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, ఏవోలు వినీత, సాయికిరణ్, అనూష, ప్రియదర్శిని, సందీప్, సిబ్బంది స్వప్న, శేషగిరి, వెంకట రమణ, సొసైటీ పాలకవర్గ సభ్యులు కాంతరావు, మల్లేశం, సురేందర్ రెడ్డి ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

బోయినపల్లి: నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై రాజ్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెంకట్రావుపల్లిలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు దుకాణాల ముందు వాహనాలు నిలపవద్దన్నారు. ఇరువాల మహేందర్, నక్క ఉషాలు, దూస రాజశేఖర్, శ్రీకాంత్, పాలోజి శివ, కొండ బన్నీ గౌడ్, రవి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి



వేములవాడ అర్బన్: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు



ఇల్లంతకుంటలో..



గంభీరావుపేటలో వైఎస్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేస్తామన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, పుల్కం రాజు, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.
గంభీరావుపేట: గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల్లో వైఎస్సార్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేశారు. అధ్యక్షుడు హమీద్, యెల్ల బాల్‌రెడ్డి, నాయకులు నాంపల్లి, వెంకటి, రాజవీర్, ప్రభాకర్, పెద్దవేని మల్లయ్య, గౌరీశంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.
ఎల్లారెడ్డిపేట: వైఎస్సార్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో వైఎస్ జయంతిని నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శులు లింగంగౌడ్, వంగ గిరిధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, బుచ్చాగౌడ్, పాల్గొన్నారు.
తంగళ్లపల్లి: మండలకేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, బాలు, శ్రీనివాస్, మహేశ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.
ఇల్లంతకుంట: మండలకేంద్రంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, పుష్పలత, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, తదితరులు పాల్గొన్నారు
చందుర్తి: చందుర్తి బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, పార్టీ జిల్లా కార్యదర్శులు గొట్టె ప్రభాకర్, ఇందూరి మధు, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్, నాయకులు పులి సత్తయ్య, దూది శ్రీనివాస్‌రెడ్డి, దారం చంద్రం, సంటి ప్రసాద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.
కోనరావుపేట: మండలకేంద్రంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నాలుక సత్యం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, ఏఎంసీ డైరెక్టర్లు మాందాల లింబయ్య, మ్యాకల ప్రభాకర్, సీనియర్ నాయకులు ముదాం ప్రదీప్, మధుకర్ రెడ్డి, బొర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.
బోయినపల్లి: బోయినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం వైఎస్సార్ జయంతి నిర్వహించారు.. ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, పులి లక్ష్మీపతి, సంబ లక్ష్మీరాజం, ఏనుగుల కనుకయ్య, వీసీ. నిమ్మ వినోద్‌రెడ్డి, నల్ల మోహన్, పిట్టల రమేశ్, ఏనుగుల ప్రశాంత్, జంగ సత్యం, నగేశ్ తదితరులు ఉన్నారు.
రుద్రంగి: మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. రుద్రంగి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పీటీసి గట్ల మీనయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు గండి నారాయణ, రుద్రంగి శ్రీ లక్ష్మి నర్సింహస్వామి ఆలయ చైర్మన్ కొమిరె శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూం జలపతి, ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



చందుర్తిలో..



బోయినపల్లిలో..



తంగళ్లపల్లిలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న సత్యనారాయణ

గంభీరావుపేట: ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జీపీఎఫ్, టీజీఐఎల్ఐసీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తోపాటు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పదోన్నతుల్లో మొదట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసి, తర్వాత ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతులలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు శీలకుమార్, ప్రధాన కార్యదర్శి దోసల మధు, జిల్లా కౌన్సిలర్‌లు కుమ్మర వేని శ్రీనిఆస్, దేవేంద్రం, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతులు దహనం

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. పెట్టుబడిదారులు, కార్పొరేట్ల లాభాల కోసం కార్మికవర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేసేలా ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని 10 గంటలుగా మార్చుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవోకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ విధానాన్ని ఎండగడుతామన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య, నాయకులు కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• సమ్మెను విజయవంతం చేయాలి
బోయినపల్లి: ఈనెల 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రూపొందించిన పోస్టర్‌ను మండలంలోని తడగొండ బీడీ కంపెనీ ఎదుట బీడీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. సీఐటీయూ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులు జిల్లా కేంద్రానికి తరలివచ్చి సమ్మె విజయవంతం చేయాలన్నారు. బీడీ కార్మికులు మారుతి, ప్రవీణ్, పిట్టల అజయ్, గోలి మారుతి, కాల విజయ్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.
వీర్నపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జిల్లా కేంద్రానికి తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో కార్మికులతో మాట్లాడారు. మండల కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నారం రాజేశం, నర్సయ్య, సాగర్, భూమయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

• చందుర్తి కానిస్టేబుల్ హెడ్‌క్వార్టర్‌కు అటాచ్?
చందుర్తి: చందుర్తి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తించుతున్న కానిస్టేబుల్ నాగరాజును జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ మహేశ్ బీ గితే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇక్కడ కానిస్టేబుల్ బాధ్యతలు తీసుకుని పదినెలలు కాకముందే అటాచ్ కావడం చర్చనీయాంశంగా మారింది.

• సెల్‌ఫోన్ అప్పగింత
వీర్నపల్లి: గర్జనపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫోన్ పోగొట్టుకోగా మంగళవారం అందజేసినట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. గ్రామానికి చెందిన గుంటుకు రాజు నెలరోజుల క్రితం ఫోన్ పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా ఫోన్‌ను గుర్తించారు. పోలీస్‌స్టేషన్‌లో బాధితునికి సెల్‌ఫోన్ అప్పగించారు.

• ఒకరి రిమాండ్
ఎల్లారెడ్డిపేట: అగ్రహారంకు చెందిన మునిగె మల్లయ్య అనే వ్యక్తిని భూవివాదంలో మంగళవారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గ్రామానికి చెందిన మునిగే దేవయ్య, మల్లయ్య అన్నదమ్ములు. కొంతకాలంగా భూముల విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దేవయ్య భార్య అరుణతో బావమల్లయ్య, తోటి కోడలు మణెవ్వ మంగళవారం ఘర్షణ పడ్డారు. దేవయ్య ఫిర్యాదు మేరకు మల్లయ్యపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి పేర్కొన్నారు.

• అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన
వీర్నపల్లి: మద్దిమల తండాలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్ పై అఘాయిత్యం చేసిన ఘటనపై జిల్లా డీడబ్ల్యూవో లక్ష్మీరాజం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానికులను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ మెరుగైన వైద్యం కోసం రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఐసీడీఎస్ అధికారులు ఉన్నారు.


• విజయవంతం చేయాలి
బోయినపల్లి: మండలకేంద్రంలోని ఐకేపీలో జాగృతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిర మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. మహిళా శక్తి సంబరాలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఐకేపీ ఏపీఎం జయసుధ, మండల సమైఖ్య అధ్యక్షురాలు, అన్ని గ్రామాల వీవో అధ్యక్షురాళ్లు, వీఓఏలు, డీపీఎం ప్రవీణ్, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, ఎంఎస్ఏలు తదితరులు ఉన్నారు.

• మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు
ఎల్లారెడ్డిపేట: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్సై రాహుల్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని రాచర్లగొల్లపల్లి శివారులో మంగళవారం డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

• అక్రమ విద్యుత్ కనెక్షన్ల తొలగింపు
ఇల్లంతకుంట: మండలంలోని దాచారంలో దేవునిగుట్ట వద్ద కొందరు అక్రమంగా విద్యుత్ చౌర్యం వాడుతున్నారు. దీనిపై గ్రామస్తులు ఇల్లంతకుంట సెస్ ఏఈ నగేశ్‌కుమార్‌కు సమాచారం అందించారు. హెల్పర్ అక్కడికి చేరుకొని అక్రమ విద్యుత్ కనెక్షన్లను తొలగించారు.

• చికిత్స పొందుతూ ఒకరు మృతి
వేములవాడరూరల్: హన్మాజీపేట వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శివప్రసాద్ (16) గాయపడగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. బతుకుదెరువు కోసం మేస్త్రీ చల్ల ఆంజనేయులు 30 ఏళ్ల క్రితం గుంటూరు నుంచి హన్మాజీపేట వచ్చాడు. ఆయన కుమారుడు ఇటీవల బైక్‌పై వెళ్తూ నక్కవాగు బ్రిడ్జిపై ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స కోసం కరీంనగర్, అక్కడి నుంచి స్వస్థలం గుంటూరుకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు



మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట: ప్రజలను, ప్రభుత్వ నిధులను దోచుకోవడమే కాంగ్రెస్ నైజమని మానకొండూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.
చలో బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి
పొత్తూరు నుంచి గుండ్లపల్లి వరకు, బెజ్జంకి నుంచి బేగంపేట వరకు, నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని శనివారం తలపెట్టనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని రసమయి అన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

వసూళ్లకు పాల్పడిన విలేకరులపై కేసు

ఎల్లారెడ్డిపేట: విలేకరుల ముసుగులో డబ్బు వసూలు చేయడంతోపాటు తహసీల్దార్ పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడ్డ ఇద్దరు విలేకరులపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. తహసీల్దార్ సుజాత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. మండలంలోని రాజన్నపేటకు చెందిన ఉడుగుల సురేందర్ ఈనెల 6న తన రెండు టిప్పర్‌లలో మట్టి నింపుకొని ఓ ప్రైవేట్ స్కూల్ వద్ద పోస్తున్నాడు. దీన్ని గమనించిన మండల కేంద్రానికి చెందిన శ్రీరామోజు ప్రవీణ్, ఒగ్గు బాల్‌రాజ్ అనే ఇద్దరు విలేకరులు టిప్పర్ యజమానిని బెదిరించి రూ.10వేలు వసూలు చేశారు. అంతేకాకుండా మరుసటి రోజు మట్టి తరలించాలంటే రూ.30వేలు తహసీల్దార్ అడుగుతున్నారని టిప్పర్ యజమానిని బెదిరింపులకు గురిచేశారు. ఈ విషయంపై బాధితుడు సోమవారం ప్రెస్‌మీట్ పెట్టి విలేకరుల సాక్షిగా ప్రకటించాడు. ఈ విషయం తహసీల్దార్ దృష్టికి వెళ్లడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు సదరు విలేకరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



గంభీరావుపేట: గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఓ డ్రైనేజీలో చెత్త సైకిళ్లు తుప్పు పట్టిపోతున్నాయి. వాటిని పట్టించుకునే వారు కరువయ్యారు. గ్రామంలో ట్రాక్టర్ వెళ్లలేని కాలనీల్లోకి వెళ్లడానికి చెత్త సైకిళ్లు ఉపయోగపడుతాయి. కానీ వాటిని నిర్లక్ష్యంగా పడేయడంతో పనికిరాకుండా పోతున్నాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రాజేందర్, ఎంపీడీవో 9989930730

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రాజన్న ఆలయ ఉద్యోగుల నిరసన



గుడిమెట్లపై నిరసన తెలుపుతున్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు

వేములవాడ : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన పురుషోత్త పట్నం గ్రామంలోని దేవస్థాన భూములను పరిరక్షించేందుకు వెళ్లిన ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు, సిబ్బందిపై జరిగిన దాడిని రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆలయ ఉద్యోగులు గుడి మెట్లపై నిరసన తెలిపారు. దేవాదాయశాఖ అధికారులపై దాడులు సరికాదన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ఏఈవోలు, పర్యవేక్షకులు, అర్చకులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, వేద పండితులు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డీపీఎం రవీందర్

ఎల్లారెడ్డిపేట: మహిళలు వ్యవసాయ ఆధారిత, వ్యవసాయేతర ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్(డీపీఎం) రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. మహిళలు సంఘాలలో చేరి బ్యాంక్ లింకేజీలో రుణాలు పొంది ఎదగాలన్నారు. ఏపీఎం మల్లేశం, సీసీలు మంగ్యానాయక్, దేవేందర్, నాగరాజు, సుధాకర్, రమణ, పద్మ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.
అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
ఇల్లంతకుంట: మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే గ్రామైక్య సంఘాలు లక్ష్యంగా పెట్టుకోవాలని ఐకేపీ డీపీఎం ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో గ్రామైక్య సంఘాలు నిర్వహించిన సంబురాల్లో పాల్గొని మాట్లాడారు. సంఘ సభ్యులు గతేడాది సాధించిన ప్రగతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, బతుకమ్మ వేడుకలు, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. మీసాల లీల, జి.కవిత తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు స్కూటీలు అందించాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు అందరికీ ప్రభుత్వం స్కూటీలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అమృత్‌లాల్ శుక్లా కార్మికభవన్‌లో మాట్లాడారు. జూలై 7న జిల్లాలో ఓ అంగన్వాడీ టీచర్‌పై అఘాయిత్యానికి ప్రయత్నించిన దుండగిడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యను అందించడంలో ఎనలేని సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు ఇకముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వపరంగా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు సూరం పద్మ, జిందం కమలాకర్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రైతు ప్రభుత్వం కాదు

కోనరావుపేట: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదని రైతులను దగా చేసే ప్రభుత్వమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. హామీలను నిలబెట్టుకొని సార్వత్రిక ఎన్నికలకు రావాలని లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం తప్పదన్నారు. మండల యూత్ అధ్యక్షుడు జీవన్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపి, పరశురాములు, మండల నాయకులు రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.
మద్యంతాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా
సిరిసిల్ల కల్చరల్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన పలువురికి సిరిసిల్ల న్యాయస్థానం జరిమానాలు విధించింది. టౌన్ సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో 14 రోజులుగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 27 మంది వాహనదారులకు మంగళవారం రూ.వెయ్యి చొప్పున కోర్టు జరిమాన విధించింది. బహిరంగ ప్రదేశాల్లో మద్యంతాగుతూ ప ట్టుబడిన 13 మందికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించింది. పట్టుబడిన 27 మంది మందుబాబులను కోర్టులో ప్రవేశపెట్టారు. వీరిలో 24 మందికి రూ. వెయ్యి చొప్పున, మరో ముగ్గురికి రూ. 1500 చొప్పున జరి మానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పట్టుబడిన 13 మందికి రూ వెయ్యి చొప్పున జరిమానా వి ధిస్తూ మెజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించారు. అనంతరం ట్రా ఫిక్ ఆర్.ఎస్సై దిలీప్ వారితో ప్రతిజ్ఞ చేయించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



కొలనూర్‌లో విరాళం అందిస్తున్న దాతలు

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సంకినేని సురేఖ విష్ణుప్రసాద్‌రావు రూ.3లక్షల 116 అందజేశారు. కొలనూర్‌లో శిథిలావస్థకు చేరిన పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. మంగళవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులకు అందజేశారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం చెక్కు అందిస్తున్న ఆది శ్రీనివాస్

సిరిసిల్ల: సిరిసిల్లకు చెందిన జర్నలిస్టు గర్దాస్ ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రగతినగర్‌లోని ప్రసాద్ అద్దె ఇంటి వద్ద ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ప్రభుత్వం తరఫున రూ.50 వేలు, ఆది శ్రీనివాస్ వ్యక్తిగతంగా రూ.20 వేల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందించారు. భవిష్యత్తులో ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి కనమేని చక్రధర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట సిరిసిల్ల, వేములవాడ ఏఎంసీ చైర్‌పర్సన్లు వెల్ముల స్వరూపరెడ్డి, రొండి రాజు, కాంగ్రెస్ నాయకులు చొప్పదండి ప్రకాశ్, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, నర్సయ్య తదితరులున్నారు.